TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ

7095686969

ఎడిటర్ : గుండ రాజు

96763 33440

RNI: TELTEL12349

మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 1 సంచిక : 78 8- 6 - 2024 శుక్రవారం పేజీలు : 6 వెల.4/-

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా మల్లన్న..

- కాంగ్రెస్ అభ్యర్థిని వరించిన విజయం
- నల్లగొండ-ఖమ్మం-వరంగల్ నియోజకవర్గ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపులో వీడిన ఉత్కంఠ
- ద్వితీయ ప్రాధాన్య ఓట్ల లెక్కింపు తర్వాత కూడా మల్లన్నకే ఆధిక్యం
- సీఈవో అనుమతితో విజేతగా ప్రకటించిన ఆర్వో.. సిటింగ్ సీటును కోల్పోయిన బీఆర్ఎస్



**నల్లగొండ, జూన్ 7**

ఎమ్మెల్సీ పట్టభద్రుల స్థానానికి జరిగిన ఉప ఎన్నికలోనూ బీఆర్ఎసకు భంగపాటు తప్పలేదు. సిటింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని సైతం ఆ పార్టీ నిలబెట్టుకోలేకపోయింది. శాసనమండలి నల్లగొండ- ఖమ్మం- వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కుమార్ విజయం సాధించారు. ద్వితీయ ప్రాధాన్య ఓట్ల లెక్కింపు అనంతరం కూడా ప్రధాన ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగు రాకేశ్‌రెడ్డి కంటే భారీ ఆధిక్యంలో ఉండడంతో మల్లన్నను విజేతగా ప్రకటించారు. స్వతంత్ర అభ్యర్థులతోపాటు బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డి ఎలిమినేషన్ తర్వాత కూడా మల్లన్న దాదాపు 18 వేల ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. కానీ, కోటా ఓటు లభించకపోవడంతో ఈసీ ఉన్నతాధికారుల అనుమతి తీసుకున్న తర్వాత ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరిచందన.. మల్లన్నను విజేతగా ప్రకటించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి.. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున జనగామ ఎమ్మెల్యేగా గెలవడంతో

మిగతా 2లో



## తెలంగాణకు 2 కేంద్ర మంత్రి పదవులు?

**పరిశీలనలో సంజయ్, ఈటల, కిషన్ రెడ్డి, డీకే అరుణ పేర్లు**

**న్యూఢిల్లీ, జూన్ 7**

దేశంలో మూడోసారి ఎన్డీయే కూటమి అధికారం చేపట్టబోతోంది. ఆదివారం సాయంత్రం ప్రధానిగా మోదీతో పాటు కొద్దిమంది కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి పదవుల కేటాయింపుపై ఢిల్లీలో ముమ్మర కసరత్తు జరుగుతోంది. గురువారమే ఢిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో బీజేపీ, సంఘ్ పెద్దలు భేటీ అయ్యారు. బీజేపీ నాయకులకు, మిత్రపక్షాలకు కేటాయింపులపై చర్చించారు. సొంతంగా మ్యాజిక్ మార్కు దాటని బీజేపీకి దక్షిణాదిలో అత్యధిక స్థానాలు వచ్చిన రాష్ట్రం

మిగతా 2లో

## ఎలక్షన్ కోడ్ ఎత్తివేత

- గురువారం రాత్రితో ముగిసిన ఆంక్షలు
- ఉత్తర్వులు జారీ చేసిన ఎన్నికల కమిషన్
- ఏపీలోని పల్నాడుపై పోలీసుల ప్రత్యేక ఫోకస్
- మళ్లీ అల్లర్లు చెలరేగకుండా కట్టుదిట్టమైన చర్యలు

సార్వత్రిక ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఎలక్షన్ కోడ్ ఎత్తివేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం రాత్రి ఎన్నికల కోడ్ ముగిసినట్టు పేర్కొంది. మార్చి 16నఎన్నికలషెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి కోడ్ అమల్లోకి వచ్చింది. మరోవైపు, ఏపీలోని పల్నాడుపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. మళ్లీ అల్లర్లు చెలరేగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. పల్నాడులో విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, ప్రతి ఒక్కరూ విధిగా పోలీసుల మార్గదర్శకాలను పాటించాలని ఎస్పీ మలికా గార్గ్ స్పష్టం చేశారు.

## రెపో రేటు యథాతథం



- మానిటరీ పాలసీ ఇదే..
- సంక్షోభాలు వస్తున్నా బలంగానే ఉన్నాం
- వెల్లడించిన ఆర్బీఐ గవర్నర్

కీలక వడ్డీ రేట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యథాతథంగా ఉంచింది. వరుసగా ఎనిమిదోసారి కూడా వడ్డీ రేట్లలో ఎటువంటి మార్పు చేయలేదు. రెపో రేటు 6.5 శాతంగానే కొనసాగనున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. ద్రవ్య పరపతి కమిటీ వివరాలను వెల్లడిస్తూ.. ఆర్థిక వృద్ధి రేటు మెరుగ్గా ఉన్న కారణంగా.. ద్రవ్యోల్బణం అదుపులోనే ఉందన్నారు. గడిచిన కొన్నాళ్ల నుంచి ప్రపంచవ్యాప్తంగా ఏదో ఒక సంక్షోభం వస్తూనే ఉన్నదని, కానీ, భారతీయ ఆర్థిక వ్యవస్థ మాత్రం బలమైన పునాదులతో ఉందన్నారు. ఇలాంటి అస్థిర వాతావరణంలో చాలా అప్రమత్తంగా ఉండాలని దాస్ పేర్కొన్నారు. రెపో రేటును 6.5 శాతం వద్దే ఉంచామన్నారు.



- బ్యాగుల్లో దాచిపెట్టి తెస్తుంటే దొరికిపోయారు
- రెండు వేర్వేరు ఘటనల్లో 9 కిలోల పట్టివేత
- బెంగళూరు ఎయిర్‌పోర్టులో ఇంటెలిజెన్స్ సోదాలు
- 6.29 కోట్ల విలువ ఉంటుందన్న అధికారులు

## పసిడి కోసం మోసాలు!

### విమానం లెట్రిన్‌లో బంగారం

కర్నాటక రాజధాని బెంగళూరు ఎయిర్‌పోర్టులో పెద్ద మొత్తంలో బంగారం పట్టుబడింది. రెండు వేర్వేరు ఘటనల్లో దాదాపు ₹6.29 కోట్ల విలువైన 9 కిలోల బంగారాన్ని డిపార్ట్మెంట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. డీఆర్ఐ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ముందుగా ఓ సిండికేట్ థాయ్ ఎయిర్ స్పేస్ విమానంలో బంగారాన్ని దాచినట్లు డీఆర్ఐ అధికారులకు ముందుగా సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన అధికారులు ఆ విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

**హ్యాండ్ బ్యాగులో గుర్తింపు..**

తనికీల ఫలితంగా 6.834 కిలోల బంగారాన్ని గుర్తించారు. విమానంలో వదిలేసిన హ్యాండ్ బ్యాగ్లో ఈ బంగారాన్ని గుర్తించారు. బ్యాగ్లోని పత్రాల ఆధారంగా ప్రయాణికులను గుర్తించి అదుపులోకి తీసుకుని విచారించగా.. విమానంలో బంగారాన్ని దాచినట్లు వారు అంగీకరించారు. ఈ బంగారం విలువ రూ. 4.77 కోట్లుగా అంచనా వేస్తున్నారు. ఆ తర్వాత కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో దుబాయ్ నుంచి వచ్చిన ఎమిరేట్స్ విమానంలో 2.18 కిలోల బంగారాన్ని డీఆర్ఐ అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. విమానం ముందు భాగంలోని లావేటరీలో నిషిద్ధ వస్తువుల్లో ఈ బంగారాన్ని దాచినట్లు గుర్తించారు. ఈ బంగారం విలువ రూ.1.52 కోట్లని అంచనా. ఈ మేరకు నిందితుల్ని అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ చేపడుతున్నట్లు డీఆర్ఐ అధికారి ఒకరు తెలిపారు.

## ధాన్యం ఉత్పత్తిలో మనమే టాప్

**అగ్రగామిగా నిలిచిన తెలంగాణ**

- హైదరాబాద్‌లో ప్రపంచ వరి సదస్సు
- ప్రారంభించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- భారత్ సహా 30 దేశాల ప్రతినిధుల హాజరు
- వరిసాగు, ఉత్పత్తి, నాణ్యత, ఎగుమతులపై మేధోమథనం



హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణ వేదికగా జరుగుతున్న ప్రపంచ వరి సదస్సును వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. రెండు రోజులపాటు జరిగే ఈ సదస్సులో భారత్ సహా 30 దేశాలు పాల్గొన్నాయి. శాస్త్రవేత్తలు, రైస్ మిల్లర్ల సంఘాల ప్రతినిధులతోపాటు 250 మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నారు. భారత్‌లో వరిసాగు, ఉత్పత్తి, నాణ్యత, విదేశీ ఎగుమతుల పెంపుపై చర్చించనున్నారు. టెక్నాలజీ, మార్కెటింగ్, ఆహార భద్రత లక్ష్యాలుగా ఈ సదస్సులో మేధోమథనం జరుగనుంది.

**రైస్ సమ్మిట్ నిర్వహించడం సంతోషం..**

ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రమన్నారు. ఇటీవలే దశాబ్ది ఉత్సవాలు జరుపుకున్నామని చెప్పారు. రాష్ట్రంలో రైస్ సమ్మిట్ నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని వెల్లడించారు. తెలంగాణలో క్రమంగా ధాన్యం ఉత్పత్తి పెరుగుతోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 1.2 కోట్ల ఎకరాల్లో ధాన్యం ఉత్పత్తి జరుగుతున్నదని పేర్కొన్నారు. ఆహార భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందన్నారు. అందరికీ ఆహార భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా మల్లన్న..

మొదటిపేజీ తరువాయి

ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది.

ఈ స్థానానికి మే 27న పోలింగ్ జరగ్గా.. బుధవారం ఉదయం కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. మొత్తం 4,63,839 ఓట్లకు 3,36,013 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 25,824 ఓట్లు చెల్లకుండా పోయాయి. మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపు పూర్తయ్యేటప్పటికి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 1,22,813 ఓట్లు దక్కగా, బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి 1,04,248, బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డికి 43,318, స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్‌కు 29,697 ఓట్లు వచ్చాయి. మొదటి ప్రాధాన్యంలో ఎవరికీ 'కోటా' ఓటు 1,55,095 రాకపోవడంతో ఎలిమినేషన్ పద్ధతిలో ద్వితీయ ప్రాధాన్య ఓట్ల లెక్కింపు చేపట్టారు. శుక్రవారం రాత్రి వరకు మూడో స్థానంలో ఉన్న ప్రేమేందర్‌రెడ్డి ఎలిమినేషన్ ప్రక్రియ కొనసాగగా.. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న దాదాపు 18వేల ఓట్లతో ముందంజలో ఉన్నారు. కోటా ఓటు రాకపోవడంతో ఎన్నికల నిబంధనల ప్రకారం మల్లన్నను విజేతగా ప్రకటించేందుకు ఎన్నికల కమిషన్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి(సీఈవో)ని కోరుతూ రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన లేఖ పంపారు. చివరకు సీఈవో అనుమతితో ఎమ్మెల్సీగా మల్లన్న గెలుపొందినట్లు ఆర్వో ప్రకటించారు.

## బీఆర్ఎస్ ఆశలు గల్లంతు

స్వతంత్ర అభ్యర్థి అశోక్‌కుమార్, బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ఎలిమినేట్ అయితే... వారి బ్యాలెట్లలో తమకు ద్వితీయ ప్రాధాన్యత ఓట్లు అధికంగా వస్తాయని భావించిన బీఆర్ఎస్ ఆశలు గల్లంతయ్యాయి. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి బీజేపీ క్యాడర్‌తో సన్నిహిత సంబంధాలు ఉండడం, ఆయన ఇటీవలి వరకు బీజేపీలో క్రియాశీలకంగా పని చేసి ఉన్న నేపథ్యంలో బీజేపీకి మొదటి ప్రాధాన్య ఓటేసిన ఓటర్లలో సింహభాగం ద్వితీయ ప్రాధాన్య ఓటును రాకేశ్‌రెడ్డికి వేస్తారని భావించారు. అయితే, ఆ ఓట్లు రాకేశ్‌కు ఏకపక్షంగా పడలేదు. రాకేశ్‌తో సమానంగా మల్లన్నకు ఓట్లు దక్కాయి. చివరి వరకూ ఆధిక్యంలో ఉన్న మల్లన్ననే విజయం వరించింది.

## మూడో ప్రయత్నంలో ఎమ్మెల్సీగా ఎన్నిక

జర్నలిస్టుగా, ప్రశ్నించే గొంతుకగా చిరపరిచితుడైన తీన్మార్ మల్లన్న ఎట్టకేలకు మూడో ప్రయత్నంలో ఎమ్మెల్సీగా విజయం సాధించారు. 2015లో మొదటిసారి కాంగ్రెస్ అభ్యర్థిగా ఆయన బరిలో నిలి చి ఓటమిపాలయ్యారు. ఆతర్వాత 2021లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగి బీఆర్ఎసకు బలమైన పోటీ ఇచ్చారు. మూడో ప్రయత్నంలో ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉండి విజయం సాధించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో నేరుగా కొట్లాడిన క్రమంలో మల్లన్నపై 59వరకు కేసులు నమోదయ్యాయి.

## ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు : మల్లన్న

విజయం ఖాయం కావడంతో రాత్రి పది గంటల సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్న కౌంటింగ్ హాల్ బయటకు వచ్చి విజయసంకేతం చూపారు. ద్వితీయ ప్రా?ధాన్య ఓట్ల లెక్కింపు తర్వాత కూడా తాను 18వేల పైచిలుకు మెజార్టీతో ఉన్నానని, లాంఛనాలు పూర్తయ్యాక అధికారికంగా ప్రకటిస్తారని వెల్లడించారు. తన గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రకటన రాకముందే ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకోగా, సోషల్‌మీడియాలో శుభాకాంక్షల వెల్లువ కొనసాగింది.

## నైతిక విజయం నాదే: రాకేశ్‌రెడ్డి

తాను సాంకేతికంగా ఓడినా, నైతికంగా తనదే గెలుపని బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ చట్టసభలో అడుగుపెట్టలేకపోయినా ప్రజల తరుపున ప్రభుత్వంతో పోరాడుతూనే ఉంటానని ప్రకటించారు. తన గెలుపుని అన్ని రాజకీయ పార్టీలు కోరుకున్నాయని, జేడీలక్ష్మీనారాయణవంటి మేధావులు తనకు మద్దతు ఇచ్చారని తెలిపారు. వారందరికీ కృతజ్ఞతలు చెప్పారు. 12ఏళ్లుగా ప్రజల కోసం పనిచేస్తున్నానని, బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నికలో పోరాటపటిమ చూపారని కొనియాడారు.

# తెలంగాణకు 2 కేంద్ర మంత్రి పదవులు?

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ.

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఆ పార్టీతో సమానంగా బీజేపీ 8 స్థానాలు సాధించింది. అందుకే తెలంగాణకు కీలకమైన మంత్రి పదవులు దక్కుతాయని పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆశిస్తోంది. రాష్ట్రంలో బీజేపీని మరింత బలోపేతం చేయాలంటే, మూడు నుంచి నాలుగు కేంద్ర మంత్రి పదవులు ఇవ్వాలని రాష్ట్ర నాయకత్వం అధినాయకత్వాన్ని కోరుతున్నట్టు తెలిసింది. అయితే ఎన్డీయే కూటమిలోని భాగస్వామ్య పార్టీలకు ఈసారి తప్పనిసరిగా మంత్రి పదవులు ఇవ్వాల్సి ఉంది. ఈ నేపథ్యంలో తెలంగాణకు రెండు మంత్రి పదవులు మాత్రమే ఇచ్చే అవకాశం ఉన్నట్టు తెలిసింది. దీనికి బండి సంజయ్, కిషన్ రెడ్డి, డీకే అరుణ, ఈటల రాజేందర్ పేర్లు బలంగా వినిపిస్తున్నాయి.

రాష్ట్రంలో బీజేపీని పల్లెపల్లెకు పరిచయం చేసిన వ్యక్తి బండి సంజయ్ అనే ప్రచారం ఉంది. దీంతో ఆయనకు క్యాబినెట్‌లో స్థానం దక్కుతుందన్న సంకేతాలు అందుతున్నట్టు చెబుతున్నారు. అయితే ఆయన పేరు పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి కూడా పరిశీలనలో ఉన్నట్టు సమాచారం. గత లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి నలుగురు ఎంపీలు గెలవగా కిషన్ రెడ్డిని కేంద్ర మంత్రి పదవి వరించింది. ఈసారి కూడా తనకే మంత్రి పదవి వస్తుందని ఆయన విశ్వాసంతో ఉన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా మహబూబ్ నగర్‌లో కాంగ్రెస్ పార్టీపై విజయం సాధించారు డీకే అరుణ. ఆమె బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా కూడా ఉన్నారు. దక్షిణాది నుంచి మహిళా కోటా కింద ఆమెకు మంత్రి పదవి వస్తుందనే చర్చ కూడా జరుగుతోంది. తెలంగాణలో బీఆర్ఎసను ఎదుర్కోవడంలో ఈటల రాజేందర్ తనదైన పాత్ర పోషించారు. అతిపెద్ద లోక్‌సభ నియోజకవర్గమైన మల్కాజిగిరి నుంచి విజయం సాధించారు. బీసీ కోటాలో తనకు మంత్రి పదవి వస్తుందని ఆయన ఆశిస్తున్నారు. పదవి కోసం ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు.

# 28లోగా పనులు పూర్తవ్వాలి!

**మరమ్మతులు ఆలస్యమైతే కఠిన చర్యలు**
**రేయింబవళ్లు పనులు చేయండి**
**బ్యారేజీల పరిశీలనలో అధికారులను ఆదేశించిన మంత్రి ఉత్తమ్**
**నివేదికలు అందాక బాధ్యులపై చర్యలు!**
**తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీని నిర్మిస్తాం**
**లక్ష్మి పంప్‌హౌస్‌లో 11 మోటార్లకు మరమ్మతులు చేయిస్తామని వెల్లడి**
**సుందిళ్ల బ్యారేజీ పనుల్లో తీవ్ర జాప్యం**
**రేయింబవళ్లు పనులు చేయండి**
**బ్యారేజీల పరిశీలనలో అధికారులను ఆదేశించిన మంత్రి ఉత్తమ్**



మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు నిర్ణీత వ్యవధిలోగా మరమ్మతులు చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. మరమ్మతు పనుల్లో జాప్యం జరిగితే ఉపేక్షించే ప్రసక్తే లేదని, కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎసఏ) నివేదిక ప్రకారం మరమ్మతు పనులు జరుగుతున్న తీరును తెలుసుకోవడానికి శుక్రవారం ఆయన సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీలను సందర్శించారు. పనులు జరుగుతున్న తీరును, బ్యారేజీల స్థితిగతులను ఆరా తీశారు. హైదరాబాద్ బేగంపేట విమానశ్రయం నుంచి హెలికాప్టర్‌లో తొలుత సుందిళ్ల చేరుకున్న ఆయన.. బ్యారేజీ వద్ద సీసీ బ్లాకులను ఒకేచోటికి చేర్చుతున్న పనులు పరిశీలించారు. ఈ నెల 28లోగా పనులు పూర్తికావాలన్నారు. సుందిళ్లలో పనుల జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. వానాకాలం ముంచుకొస్తున్నందున పనులు వేగిరం చేయాలని ఆదేశించారు. రేయింబవళ్లు పనులు చేస్తేనే వరదలు వచ్చేలోపు బ్యారేజీల మరమ్మతు, పునరుద్ధరణ పూర్తవుతాయని అధికారులకు స్పష్టం చేశారు.

# సర్కారు బడుల్లోనే నాణ్యమైన విద్య...!









**కంగ్టి, జూన్ 07, మన సాక్షి గోంతుక :-**
సర్కారు బడుల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని ప్రధానోపాధ్యాయులు కీఫాయత్ అలీ అన్నారు. శుక్రవారం సంగారెడ్డి ఎమ్మెల్యే కంగ్టి మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బోధన అందిస్తున్నట్లు తెలిపారు. విద్యాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఒకటో తరగతిలో ముగ్గురు విద్యార్థులకు అడ్మిషన్ చేసుకున్నామని,3వ తరగతిలో ప్రవేట్ పాఠశాల విద్యార్థులకు అడ్మిషన్ చేసుకున్నామని తెలిపారు.

## " బడిబాట కార్యక్రమం "

కంగ్టి మండలం తడ్కల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజన్న, సంతోష్, రాధిక, ఆధ్వర్యంలో జంమ్గి కె గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. బడి ఈడు పిల్లలను పాఠశాలలో ఉండేలా చూసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తడ్కల్ జిల్లా పాఠశాలలో ఆరో తరగతి అడ్మిషన్ జరుగుతున్నాయని తెలిపారు. పరిసరాల ప్రాంత విద్యార్థులు పాఠశాలలో చేరాలని కోరారు.

## 'విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించండి'

కంగ్టి మండల పరిధిలోని నాగన్ పల్లి గ్రామంలో శుక్రవారం బడిబాట కార్యక్రమాని నిర్వహించడం జరిగిందని పాఠశాలల ప్రధానోపాద్యాయులు సంగ్ షెట్టి, ఉపాధ్యాయులు ఫిరోజ్ తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని, పాఠశాలో ఉచిత పాఠ్య పుస్తకాలు, ఉచిత ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రతి విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంతోష్ రెడ్డి, గురునాథ్, అనిత, మచ్చేందర్, కళ్యాణి, గంగారం, విద్యార్థులు ఉన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య





**- విద్యార్థులకు అందుబాటులోకి పాఠ్య,నోటు పుస్తకాలు**
**- పుస్తకాల పంపిణీ కేంద్రం,అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పరిశీలన: డీఈఓ రాము**

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు జిల్లా విద్యా శాఖాధికారి రాము అన్నారు. శుక్రవారం నాడు జిల్లా కేంద్రంలోని వీవర్స్ కాలనీలో గల ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు,నోటు బుక్కుల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని జిల్లా విద్యాధికారి రాము పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా ఉన్న మండల కేంద్రాలకు,పాఠశాలలకు పంపిణీ అయినా పాఠ్య పుస్తకాలు,నోటు బుక్కుల వివరాలను ఎన్టీ బుక్స్ మేనేజర్ సంపత్ ను అడిగి తెలుసుకున్నారు.అలాగే త్వరితగతిన పూర్తిస్థాయిలో పాఠ్య పుస్తకాలు,నోటు పుస్తకాలు పాఠశాలలకు చేరుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు 2,29,630 పాఠ్య పుస్తకాలు అవసరమని గుర్తించినట్లు తెలిపారు.అందుకు గాను ఇప్పటివరకు 2,03,300 పాఠ్యపుస్తకాలు జిల్లాకు వచ్చాయని,ఇంకా 26,330 పాఠ్య పుస్తకాలు రావాల్సి ఉందన్నారు. జిల్లా కేంద్రానికి వచ్చిన పాఠ్యపుస్తకాలలో ఇప్పటివరకు మండల కేంద్రాల వరకు 1,27,581 పాఠ్యపుస్తకాలు,అదే విధంగా పాఠశాలల వరకు 75,268 పాఠ్య పుస్తకాలు చేరవేసినట్లు తెలిపారు.అలాగే జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ సరిపడా నోట్ పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు.అవసరమైన 2,02,653 నోటు పుస్తకాలు జిల్లా కేంద్రానికి వచ్చాయని,మండల కేంద్రం,పాఠశాలలకు 2,02,653 నోటు పుస్తకాలను సరఫరా చేస్తున్నట్లు వివరించారు.పాఠశాలలు పునఃప్రారంభం కాగానే విద్యార్థులందరికీ ఉచితంగా పాఠ్య పుస్తకాలు,నోట్ పుస్తకాలతో పాటు అవసరమైన తరగతులకు వర్కు నోటు బుక్కులు కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను చేర్పించాలని కోరారు.ప్రస్తుతం జిల్లాలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.అనంతరం వీవర్స్ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం కింద నిర్వహించిన పనులను ఆయన పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో డిసిఈబి సెక్రెటరీ చంద్రభాను,ఏసిజిఈ రవికుమార్, నోడల్ అధికారి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో అన్ని రకాల పంటల విత్తనాలు అందుబాటులో ఉన్నాయి

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్**

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లాలో అన్ని రకాల పంటల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వానాకాలం సీజన్ కు గాను మొత్తం 3 లక్షల 25 వేల పత్తి ప్యాకెట్లు అవసరం అవుతాయని అంచనా వేయగా ఇప్పటికే వివిధ రకాల ప్యాకెట్లు 3 లక్షల వరకు అందుబాటులోకి రాగా,దాదాపు 1 లక్ష 25 వేల ప్యాకెట్లను రైతులు కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు.ప్రస్తుతం 1 లక్ష 75 వేల ప్యాకెట్ లు మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయన్నారు.అదే విధంగా వరి,కందులు,మొక్కజొన్నలు ఇతర అన్ని రకాల పంటల విత్తనాలు రైతులకు సరిపోను అందుబాటులో ఉన్నాయని వివరించారు.ఎరువులలో యూరియా 20,700 మెట్రిక్ టన్నులు,డి.ఏ.పి.1,350 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 5,400 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా రైతులకు సరిపడా విత్తనాలు,ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని,రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

## న్యాయం కోసం పోలీస్ స్టేషన్ ఎదుట నిరసన




మన సాక్షి గొంతుక జూన్ 07 (చెన్నూర్)

తమ భూమిని ఆక్రమించుకున్న వారిపై పిర్యాదు చేసినా పోలీసులు తమ ఆవేదనను పట్టించుకోవడం లేదంటూ చెన్నూరు పోలీస్ స్టేషన్ ఎదుట దుగ్నేపల్లి గ్రామానికి చెందిన ఎరుకల దేవయ్య అనే వ్యక్తి పలువురు ప్రజా సంఘాల నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేసిన ఘటన స్థానికంగా చర్చనీయం అయింది. ఉన్నతాధికారులు తమ ఆవేదనను అర్థం చేసుకొని తన స్థలాన్ని ఆక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని దేవయ్య కోరారు. ఎస్సై శ్వేత నిరసన విరమించుకోవాలని, విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వగా వారు నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో పీవోడబ్ల్యూ నాయకురాలు మద్దెల భవాని, ఐఎఫ్టీయూ జిల్లా నాయకుడు గోపినాథ్, డివిజన్ అధ్యక్షుడు రమేష్ పాల్గొన్నారు.

# పార్లమెంటులో వరంగల్ ప్రజల గొంతుకనై నిలుస్తా

**- భారీ మెజారిటీతో గెలిపించిన సీపీఐ,సీపీఎం పార్టీలకి దన్యవాదాలు**
**- సీపీఐ, సిపిఎం పార్టీ కార్యాలయాలను సందర్శించిన ఎంపీ డా.కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి**




మన సాక్షి గొంతుక ప్రతినిధి/హన్మకొండ:

పార్లమెంటు లో వరంగల్ ప్రజల గొంతుకనై నిలుస్తానని వరంగల్ లోక్ సభ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయాన్ని,రాంనగర్ లోని సిపిఎం జిల్లా పార్టీ కార్యాలయాన్ని వరంగల్ ఎంపీగా భారీ మెజారిటీతో విజయం సాధించిన డాక్టర్ కడియం కావ్య,స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా సీపీఐ,సిపిఎం నాయకులు వారికి స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు.రాష్ట్ర,జిల్లా నాయకులను కలిసి ఎన్నికలలో సహకరించినందుకు వారు ధన్యవాదాలు తెలిపారు.అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ పార్లమెంటు ఎన్నికలలో తనను భారీ మెజారిటీతో సీపీఐ,సిపిఎం శ్రేణులు గెలిపించారని అన్నారు.తనను సొంత పార్టీ అభ్యర్థిగా బావించి సీపీఐ,సిపిఎం కార్యకర్తలు భారీ మెజారిటీతో గెలిపించినందుకు వారందరికీ దన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.పార్లమెంటులో ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ముఖ్యంగా జిల్లాలో పేదలు,గుడిసె వాసులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలకు పట్టాలు అందించేందుకు ప్రయత్నం చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయ సారథి,నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి,రాష్ట్ర నాయకులు టి.వెంకట్రాములు, పంజాల రమేష్,ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి,పి.సుగుణమ్మ, సిపిఎం జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వాసుదేవ రెడ్డి, ఎం చుక్కయ్య,జీ.ప్రభాకర్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు రావుల రమేష్,వంకుడోత్ వీరన్న,గొడుగు వెంకట్,ఐద్వా జిల్లా కార్యదర్శి దీప, జేఏసీ అరుణ,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

నేడు జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ జనగామ ఆధ్వర్యంలో సిద్దిపేట రోడ్డులోని జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుంది అని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ కం ప్రధాన జిల్లా కోర్టు న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ మరియు కార్యదర్శి కం సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ తెలియజేశారు.సామరస్యంగా పరిష్కరించుకోదగ్గ కేసులలో రాజీపడదగ్గ చెక్ బౌన్స్ క్రిమినల్,సివిల్ వివాహ కుటుంబ తగాదా కేసులు,మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు,చిట్ ఫండ్ కేసులు,ఎలక్ట్రిసిటీ కేసులు,బ్యాంకు కేసు లు ,డ్రంక్ అండ్ డ్రైవ్ మరియు ఇతర కేసులను కూడా పరిష్క రించుకోవాలని తెలియజేశారు.ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా ప్రజలు మీ మీ కేసులు ఏ వైనా రాజీపడాల్సినవి ఉంటే పెద్దమొత్తంలో పాల్గొని రాజీపడ దగ్గ కేసులన్నింటిని పరిష్కరించు కోవాల్సిందిగా తెలియజేశారు.నేడు ఉదయము 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జాతీయ లోక్ అదాలత్ నిర్వహించటం జరుగుతున్నదన్నారు.

## రామకోటి రామరాజుకు ఘన సన్మానం

**-25 సంవత్సరాల కృషి, పట్టుదల అమోఘం**
**-జగదేవపూర్ భక్త బృందం**

గజ్వేల్,జూన్07,మనసాక్షి గొంతుక

గత 25సంవత్సరాల నుండి రామకోటి రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక కృషి పట్టుదల అమోగమని జగదేవపూర్ వెంకటేశ్వర దేవాలయ కమిటీ వారు శుక్రవారం నాడు షాలువ కప్పి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భగవంతుని సేవ చేసుకోవడం అందరికీ రాదన్నారు.మా జగదేవపూర్ గ్రామస్తులచె భద్రాచల సీతారాముల కళ్యానానికి గోటి తలంబ్రాలు అందజేసి,కళ్యాణం అనంతరం మళ్ళీ ముత్యాల తలంబ్రాలు మాకు అందించడం అందరికీ సాధ్యం అయ్యేపని కాదన్నారు.అలాంటి రామభక్తి సేవ చేసుకోవడం రామకోటి రామరాజుకె చెందిందన్నారు. అందుకే భద్రాచలం దేవస్థానం రామకోటి రామరాజును మరో భక్త రామదాసుగా కీర్తించి సన్మానించడం ఆయన భక్తికి నిదర్శనం అన్నాడు.ఈ కార్యక్రమంలో రామకోటి ప్రతినిధులు చిగుళ్లపల్లి వెంకటేశం, మరిపడిగే రాము, అయిత కేశవులు,బుద్ధ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్ -1 పరీక్షకై కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు



## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

మన సాక్షి గొంతుక ప్రతినిధి/వరంగల్:

జూన్ 9వ తేదీ ఆదివారం రోజున జరుగనున్న గ్రూప్ %-×% ప్రిలిమినరీ పరీక్షకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు.ఈ పరీక్ష నిర్వహణ పై పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.జి.పి.యస్.సి.) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ %-×% ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున్న అన్నిరకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ వివరించారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 76 సెంటర్లలో 35 వేల మంది అభ్యర్థులు హాజరువుతున్న గ్రూప్ - 1 ప్రిలిమినరీ పరీక్షకు అభ్యర్థులు ఉదయం 10 లోపు పరీక్ష కేంద్రానికి హాజర్ కావల్సిఉంటుందని,ఒక్క నిమిషం ఆలస్యమయిన పరీక్ష కేంద్రంలోని అనుమతించబడదని. బయోమెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని,అభ్యర్థులు బయోమెట్రిక్,వెరిఫికేషన్ సిబ్బందికి సహకరించవలసిందిగా సిపి సూచించారు.పరీక్షను సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుండి 144 సెక్షన్ అమలు వుంటుందని,కావున ఎవరైనా పోలీస్ అధికారుల అనుమతి లేకుండా సభలు సమావేశాలు,ర్యాలీ నిర్వహించడం నేరమని,ఎవరైనా ఉత్తర్వులు అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అభ్యర్థులకు పలుసూచనలు చేశారు.

### అభ్యర్థులకు సూచనలు.....

పరీక్ష రోజున ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను ఎగ్జామ్ హాల్ లోనికి అనుమతి ఇస్తారని,10 గంటలకు ఎగ్జామ్ సెంటర్ గెట్ మూసివేయడం జరుగుతుందని, 10 గంటల తర్వాత ఒక సెకండ్ ఆలస్యంగా వచ్చిన ఎవ్వరిని లోపలికి అనుమతించడం జరగదు.

- ఎగ్జామ్ కు వచ్చిన అభ్యర్థులు హాల్ టికెట్ నందున్న నియమనిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు.

అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఒక కలర్ ఫోటో,ఒరిజినల్ ఆధార్ కార్డు/డ్రైవింగ్ లైసెన్స్/ఉద్యోగి గుర్తింపు కార్డ్/ఓటర్ గుర్తింపు కార్డ్ ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుందని అన్నారు.

- హాల్ టికెట్ నందు ఫోటో సరిగ్గా కనిపించకపోయినట్లైతే 3-కలర్ ఫోటోలు తీసుకొని, హాల్ టికెట్ పై గెజిటెడ్ అధికారి సంతకం చేయించుకొని రావలసి ఉంటుంది.
- అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందస్తుగా చూకున్నట్లైతే, పరీక్ష రోజు పరీక్ష కేంద్రానికి సులువుగా చేరుకోవచ్చు.
- ఎగ్జామ్ రాయడానికి (బబ్లింగ్) బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారని అన్నారు.
- ఎగ్జామ్స్ హాల్ లోనికి మొబైల్ ఫోన్స్,స్మార్ట్ వాచ్, కాలిక్యులేటర్స్,వైట్ పేపర్స్,పెన్ డ్రైవ్స్, టాబ్లెట్స్,షూస్, హియరింగ్ సొల్యూషన్స్ సంబంధించిన గాడ్జెట్స్ అనుమతించడం జరగదన్నారు.

-ఎగ్జామ్ పూర్తి అయిన తర్వాత ఒంటిగంట వరకు ఎవ్వరిని బయటకు పంపడం జరగదని, అభ్యర్థులు ఎగ్జామ్ రాసిన తర్వాత ప్రశ్నాపత్రం తమతో పాటు తీసుకు వెళ్ళడానికి వీలు ఉంటుంది అన్నారు.అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్,మాస్ కాపింగ్ చేసినట్లు తేలితే చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

---

# భూ సమస్యలపై రైతుల ధర్నాను జయప్రదం చేయండి

## సీపీఎం చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/చిల్పూర్:

సిపిఎం పార్టీ చిల్పూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 10 న చిల్పూర్ ఎమ్మార్వో కార్యాలయం ముందు ఉదయం 11 గంటలకు ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.చిల్పూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలో జరుగుతున్న భూ సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం సిఐటియు చిల్పూర్ మండల అధ్యక్షుడు అపరాది రాజు అధ్యక్షతన నిర్వహించారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు వారి సమస్యలతో కూడిన భూమి పత్రాలను పట్టుకొని వచ్చి రౌండ్ సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులకు రైతులకు వివరించారు.అనంతరం సిపిఎం పార్టీ చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ధరణి అనే అంశంతో కొత్త నిబంధనలు పెట్టి రైతులను అనేక ఇబ్బందుల పాలు చేసిందని అన్నారు.రైతుల మధ్యల చిన్నచిన్న సమస్యలు ఉంటే వాటిని ఆసరాగా తీసుకొని రెవెన్యూ అధికారులు దాన్ని పెద్దదిగా చేసి రైతులను కోర్టుకెక్కిచ్చినటువంటి పరిస్థితులు ఉన్నాయని,సమావేశంలో రైతుల వద్ద నుండి అనేక భూ సమస్యలు వచ్చాయని,పరిస్థితి ఇలా పునారావృతం అవుతా ఉంటే పాలకులు మాత్రం రైతులకు ఇది చేస్తాం అది చేస్తాం అంటూ ప్రగల్భాలు పలికి అధికారం చేజిక్కించుకొని అధికారులను దగ్గర పెట్టుకొని వారికి సంబంధించినటువంటి వారికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ,వారి దగ్గర నుంచి డబ్బులు దండుకొని అధికారులు లీడర్లు పంచుకున్నటువంటి పరిస్థితులు బయటికి వస్తున్నటువంటి తరుణం ఉందని,ఇంకా కొంతమంది తెల్ల కాగితాల మీద భూములు కొనుగోలు చేస్తే,వాటిని ఆసరాగా చేసుకొని అమ్మిన వ్యక్తులు అమ్మలేదని రెవెన్యూ అధికారుల అండ దండలతో అట్టి భూములను కొన్నవారికి పట్టాలు కాకుండా ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్న రైతు కుటుంబాలు చాలా ఉన్నాయని ఇలాంటి వాటికి రెవెన్యూ అధికారులు కింది స్థాయి వరకు దిగి భూమి ఎవరి ఆధీనంలో ఉన్నది ఇది అసలు ఎవరికీ చెందాలి అని పూర్తిస్థాయిలో దీన్ని నివేదిక తయారుచేసి అసలైన రైతులకు ఇచ్చి వారికి వెంటనే పట్టాలు చేస్తే రైతులకు ఇబ్బందులు ఉండేది కాదని అన్నారు.కానీ అధికారులు భూమిపై ఉన్న రైతులకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించడం వల్ల కూడా పోర్టులో ఉన్న భూములు సమస్యలు పరిష్కారం అవడంలో విఫలమవుతున్నాయి అన్నారు.ఇలాంటి సమస్యలు పునరావృత్తం కాకుండా ఉండాలని రైతులు ఐక్యమై దోపిడి చేస్తున్నటువంటి అధికారులను రెవెన్యూ డిపార్ట్మెంట్ సంబంధించిన వారిని నిలదీస్తున్న క్రమంలో ఇప్పుడున్న ఎమ్మార్వో న్యూసెన్స్ కేస్ లు అని రైతులపై కేసులు నమోదు చేసి మండలంలో ఉన్న రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ రాజకీయ నాయకురాలుగా అధికార పార్టీల తొత్తుగా వ్యవహరిస్తున్న ఎమ్మార్వో పై పై అధికారులు చర్యలు తీసుకోకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలను ఉదృతం చేస్తామని డిమాండ్ చేశారు.మండలంలోని రైతులు ఈనెల 10వ తేదీన ఉదయం 11 గంటలకు చిల్పూర్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు సమస్యలపై ధర్నా కార్యక్రమం చేపట్టాం కావున నియమి సమస్యలతో ఉన్నవారు కచ్చితంగా వచ్చి ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొని మీ సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకుపోవడాలని దానిపై కమ్యూనిస్టు పార్టీగా మేము ముందు ఉంటామని మీ తరఫున ఎర్రజెండా పోరాటం చేస్తుందని అండదండలుగా ఉంటుందని కోరారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మద్దతుగా సిపిఐ మండల సహాయ కార్యదర్శి బోనగిరి కుమారస్వామి పాల్గొని రైతుల సమస్యలు అనేక ఉన్నప్పటికీ సమస్యలు పరిష్కరించకుండా అధికారులు అలసత్వంతో రోజురోజుకు రైతుల సమస్యలు విరిగిపోతున్నాయి తప్ప రైతులు అధికారులను నిలదీసి అడిగితే కేసులు పెట్టడం ఇది సరైనది కాదు వెంటనే ఎమ్మార్వో పైఅధికారులు చర్యలు చేపట్టాలని లేనియెడల ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీగా సిల్పూరు మండలంలో రైతులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ నెల 10న సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టే ధర్నాకు పూర్తి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ మండలంలోని రైతులందరూ పెద్ద ఎత్తున వచ్చి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని రైతుల సమస్యలపై పోరాటానికి కమ్యూనిస్టు పార్టీలు ప్రజా పోరాటాలు తప్ప ప్రజా పోరాటాలతో సమస్యలు పరిష్కారం తప్ప వేరే మార్గం లేదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ మండల కార్యదర్శి ఆవుల ప్రభాకర్,గుంటి భీమన్న,బోనగిరి కనకయ్య,మంద రాజు,సుంక శాయం,అలీశాల సమ్మయ్య,గోలి శివ శంకర్,కట్టె యెల్లయ్య,నలిమెల యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

---




# బచ్చన్నపేటలో గెలుపు సంబరాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో తీన్మార్ మల్లన్న పట్టభద్రుల ఎన్నికల్లో గెలుపొందడంతో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి ఆధ్వర్యంలో గెలుపు సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చౌరస్తాలో టపాసులు కాల్చి స్వీట్లు పంచి ,జై మల్లన్న జై రేవంత్ రెడ్డి జై కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు .అనంతరం వారు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక, జర్నలిస్ట్ ,తీన్మార్ మల్లన్న గెలుపొందడం చరితాత్మక విజయమని ఈ సందర్భంగా వారికి బచ్చన్నపేట మండలం నుండి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సందీప్, కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, జంగిటి విద్యనాథ్ ,బాలకిషన్ గౌడ్ ,అల్వాల ఎల్లయ్య, చెరుకూరి శ్రీనివాస్, ఎద్దు హరీష్, దిడిగా రమేష్, గుర్రపు బాలరాజు, కాజ మైనుద్దీన్, దాచేపల్లి రాజయ్య, హరికృష్ణ, సందెల రాములు, సిద్ధులు, కాంగ్రెస్ పార్టీ బేడ బుడగ జంగాల నాయకులు చింతల కర్ణాకర్, పర్వతం యాదగిరి తదితరులు పాల్గొన్నారు



# అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి**

**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్**

మన సాక్షి గొంతుక ప్రతినిధి/యాదాద్రి భువనగిరి జిల్లా:

ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని,అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని ఆలేరు పట్టణంలోని ఎంఈఓ ఆఫీస్ లో ఎంఐఎస్ కో ఆర్డినేటర్ చైతన్య కు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కాసుల నరేష్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు పట్టణంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని,విద్యా హక్కు చట్టంను ప్రైవేట్ పాఠశాలలో అమలు చేసి పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ పాఠశాలలో వసూలు చేస్తున్న ఫీజులని నోటీస్ బోర్డు మీద పెట్టాలని అలాగే అందులోని స్టాఫ్ ల యొక్క అర్హతలను డిస్ ప్లే పెట్టాలని,పాఠశాలలో ఫైర్ సేఫ్టీ,శానిటేషన్ కచ్చితంగా ఉండాలని అనుమతులు లేకుండా పాఠశాలను నడుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే





ప్రైవేట్ సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కందుల నాగరాజు,మండల ఉపాధ్యక్షులు కాముని ప్రదీప్,వేణు,సాధం శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగరేస్తాం

**మల్కాజ్గిరి ఎంపీగా ఘన విజయం సాధించిన ఈటల రాజేందర్ హార్థిక శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్సనపల్లి సూర్యారావు..**

మన సాక్షి/గొంతుక/కూకట్పల్లి/ ప్రతినిధి విఠల్...



రాబోయే రోజుల్లో తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగరేస్తాం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్సనపల్లి సూర్యారావు అన్నారు.మల్కాజ్గిరిలో ఎంపీ గా ఈటల రాజేందర్ సంచలన విజయం సాధించిన సందర్భంగా వారికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటైన తర్వాత మూడోసారి జరిగిన మల్కాజ్గిరి లోక్ సభ ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన తొలి నాయకుడిగా ఈటల నిలిచారు.తెలంగాణలో ప్రజలకు బిజెపిపై నమ్మకం రోజురోజుకు పెరుగుతుందని కాంగ్రెస్ అమలు కాని హామీలు ఇచ్చి ఆదరణ కోల్పోతుందని భవిష్యత్తులో బిజెపి సర్కార్ వస్తుందని ఆశభావం వ్యక్తం చేశారు.

# నీట్‌పై నీలినీడలు...




**పరీక్ష నిర్వహణ, ఫలితాలపై తీవ్ర ఆరోపణలు**

**ప్రశ్నాపత్రం లీకేజీ, మార్కుల్లో అవకతవకలు**

**ఎన్నడూ లేని విధంగా 67 మందికి ఫస్ట్ ర్యాంక్**

**వారిలో 8 మందిది ఒకే పరీక్షా కేంద్రం**

**కొందరు విద్యార్థులకు అదనపు మార్కులు**

**పది రోజుల ముందే ఎన్నికల ఫలితాల నాడు రిజల్ట్స్**

**పరీక్ష మళ్లీ నిర్వహించాలంటున్న తల్లిదండ్రులు**

**సుప్రీంకోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలి: ఖర్గే**

**నీట్ రద్దుకు అందరం కలిసి ఉద్యమిద్దాం: స్టాలిన్**

**ఎన్‌టీఏకి ఢిల్లీ హైకోర్టు నోటీసులు**

24 లక్షల మంది విద్యార్థుల భవితవ్యంతో ముడివడిన నీట్–2024 పరీక్ష నిర్వహణ, వెల్లడైన ఫలితాలు తీవ్ర వివాదం సృష్టిస్తున్నాయి. అనేక మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పరీక్షను మళ్లీ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. దీనిపై న్యాయస్థానాలను కూడా ఆశ్రయిస్తున్నారు. నీట్‌ఫ్రాడ్, నీట్‌పేపర్‌లీక్, నీట్‌స్కామ్, నీట్‌రీకండక్ట్ వంటి హ్యాష్‌ట్యాగ్‌లు సోషల్ మీడియాలో హోరెత్తుతున్నాయి. ప్రశ్నాపత్రాల లీకేజీలతో విద్యార్థుల జీవితాలతో మోదీ సర్కార్ ఆడుకుంటోందని విపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తుంది. మే 5న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) నీట్ యూజీ–2024 పరీక్షను నిర్వహించింది. 24 లక్షల మందికిపైగా విద్యార్థులు పరీక్ష రాశారు. అయితే, పరీక్ష నిర్వహణకు కేవలం రెండు రోజుల ముందే ఓ స్కామ్ బయటపడింది. పరశురామ్‌రాయ్ అనే ఓ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ యజమాని, తుషార్‌భట్ అనే ఓ టీచర్ కలిసి గుజరాత్‌కు చెందిన 16 మంది విద్యార్థులను నీట్‌లో అక్రమంగా పాస్ చేయించటానికి ఒక్కొక్కరి నుంచి రూ. 10 లక్షలు వసూలు చేశారని ఆరోపణలు వచ్చాయి.

ఇక పరీక్ష జరిగిన రోజున నీట్‌పై నీలినీడలు ప్రశ్నాపత్రం లీకైందంటూ సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున దుమారం చెలరేగింది. లీకైన ప్రశ్నాపత్రం ఇదేనంటూ కొన్ని ఫొటోలు ప్రత్యక్షమయ్యాయి. దీంతో నీట్‌ను మళ్లీ నిర్వహించాలన్న డిమాండ్ అదే రోజున మొదలైంది. అనంతరం దీనిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఫలితాలను విడుదల చేయకుండా ఆదేశాలు జారీ చేయాలని, పరీక్షను మళ్లీ నిర్వహించాలని పిటిషన్‌దార్లు కోరారు. ఫలితాల వెల్లడిని నిలిపివేయటానికి సుప్రీంకోర్టు నిరాకరించినప్పటికీ.. ఈ వ్యవహారాన్ని సమీక్షించటానికి అంగీకరించింది. కాగా, నీట్ ఫలితాలను జూన్ 14వ తేదీన విడుదల చేయాల్సి ఉండగా.. ఎన్‌టీఏ హఠాత్తుగా లోక్‌సభ ఫలితాలు వెలువడిన జూన్ 4వ తేదీన అంటే పది రోజుల ముందే విడుదల చేసింది. యావత్ మీడియా, దేశప్రజానీకం దృష్టి లోక్‌సభ ఎన్నికల ఫలితాల మీద ఉన్న సమయంలో ఎన్‌టీఏ ఇలా చేయటం లక్షలాది మంది విద్యార్థులను, తల్లిదండ్రులను దిగ్భ్రాంతి పరిచింది. ఎన్నికల ఫలితాల హడావిడిలో ఎవరూ నీట్ పరీక్ష నిర్వహణలో, ఫలితాల్లో జరిగిన అక్రమాలను పట్టించుకోరనే ఉద్దేశంతోనే ఎన్‌టీఏ ఇలా చేసిందన్న ఆరోపణలు వచ్చాయి.

## ఫలితాల్లో గందరగోళం


ఇక వెల్లడైన ఫలితాలు కూడా పెద్ద ఎత్తున వివాదాన్ని సృష్టించాయి. ఏకంగా 67 మంది విద్యార్థులు ఈసారి వందశాతం మార్కులు (720) సాధించి దేశంలో నంబర్ వన్ ర్యాంకును తెచ్చుకున్నారని ఫలితాలు వెల్లడించాయి. నీట్ చరిత్రలోనే ఇంతమంది విద్యార్థులకు నంబర్‌వన్ ర్యాంకు ఎన్నడూ రాలేదు. ఈ 67 మందిలో 8 మంది హరియాణాలోని ఒకే పరీక్షకేంద్రానికి చెందిన వారు కావటం మరో విశేషం. అంతేకాదు, వీరి హాల్‌టికెట్ నెంబర్లు ఒకే సిరీస‌తో ఉన్నాయి. ఇక 67 మంది టాపర్లకు ఫస్ట్ ర్యాంకు ఇచ్చిన ఎన్‌టీఏ.. కౌన్సెలింగ్ ర్యాంకులను మాత్రం దశాంశ (డెసిమల్) పద్ధతిలో వేర్వేరుగా ఇచ్చింది. దేని ఆధారంగా ఈ ర్యాంకులను కేటాయించారన్నది వెల్లడించలేదు. ఫలితాల్లో చోటు చేసుకున్న మరో విచిత్రం ఏమిటంటే.. కొందరు విద్యార్థులకు 717, 718, 719 మార్కులు వచ్చాయి. నీట్ పరీక్ష మూల్యాంకన పద్ధతి ప్రకారం ఇలా రావటానికి వీల్లేదని విద్యార్థులు అంటున్నారు. ఎందుకంటే, నీట్ పరీక్షలో సరైన జవాబుకు 4 మార్కులు ఇస్తారు. తప్పు జవాబుకు ఒక మైనస్ మార్కు ఉంటుంది. మొత్తం 180 ప్రశ్నలకు సరైన సమాధానాలు రాసిన వారికి 720 మార్కులు (ఒక్కో ప్రశ్నకు 4 మార్కులు చొప్పున) వస్తాయి.

ఒక ప్రశ్నకు సమాధానం ఇవ్వకుండా వదిలేసిన విద్యార్థికి 4 మార్కులు తగ్గి, మొత్తం స్కోరు 716 లభిస్తుంది. లేదా ఒక ప్రశ్నకు తప్పు సమాధానం రాస్తే.. మరో మార్కు తగ్గి 715 అవుతుంది. అంతేగానీ 719, 718, 717 వంటి మార్కులు రావటానికి అవకాశం లేదని, నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలకు ఇది పెద్ద ఉదాహరణ అని ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఎన్‌టీఏ గురువారం వివరణ ఇస్తూ.. కొన్ని పరీక్ష సెంటర్లలో విద్యార్థులకు పరీక్ష సమయం వివిధ కారణాల వల్ల వృథా అయినట్లు తమ విచారణలో తేలిందని, దీంతో 1563 మంది విద్యార్థులకు వృథా అయిన సమయం, వారి ప్రతిభ ఆధారంగా అదనపు మార్కులు కలిపామని తెలిపింది. అందువల్లే 719, 718 మార్కులు కొందరికి వచ్చాయని పేర్కొంది. అయితే, ఒక్కో విద్యార్థికి ఎంత సమయం వృథా అయ్యింది అన్నది ఎలా నిర్ణయించారన్న దానిపై స్పష్టత లేదని విద్యార్థులు అంటున్నారు.

నిజంగానే, కొందరికి పరీక్ష సమయం వృథా అయి ఉంటే, వారికి అదనపు సమయం కేటాయిస్తే సరిపోయేదని, అదనపు మార్కులు ఎలా కలుపుతారన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ఇక 67 మందికి ఫస్ట్‌ర్యాంక్ రావటంపై ఎన్‌టీఏ తన వివరణలో.. గత ఏడాది నీట్ పరీక్షను 20,38,596 మంది రాస్తే ఈసారి 23,33,297 మంది రాశారని, విద్యార్థుల సంఖ్య పెరగటం వల్ల అత్యధిక స్కోరు చేసిన వారి సంఖ్య కూడా పెరిగిందని తెలిపింది. 720 మార్కులు సాధించిన 67 మందిలో 44 మందికి.. ఫిజిక్స్ ఆన్సర్‌కీలో చేసిన రివిజన్ ప్రకారం ఆ మార్కులు లభించాయని పేర్కొంది. ఒకే ప్రశ్నకు రెండు సరైన సమాధాలు ఉన్నాయని నిపుణులు చేసిన సిఫార్సు మేరకు ఈ రివిజన్ జరిగిందని స్పష్టం చేసింది. మరో ఆరుగురు అదనపు మార్కులు కలపటం వల్ల 720 మార్కులను సాధించారని పేర్కొంది. ఫలితాలను పది రోజుల ముందే ప్రకటించటంపై స్పందిస్తూ.. ఆన్సర్ కీ ఛాలెంజ్ గడువు ముగిసిన తర్వాత వీలైనంత త్వరగా వెల్లడిస్తుంటామని, ఈసారి కూడా అదే విధంగా అన్ని ప్రక్రియలు పూర్తి చేసి నిబంధనల మేరకే ఫలితాలు వెల్లడించామని తెలిపింది.

# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు హార్థిక శుభాకాంక్షలు

**బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి**






మన సాక్షి గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

పట్టభద్రుల ఉప ఎన్నికల్లో, ఎమ్మెల్సీగా గెలిచిన తీన్మార్ మల్లన్నకు హార్దిక శుభాకాంక్షలు అని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, యువ నాయకులు ఎద్దు హరీష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నిక ఏదైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్నకు పట్టం కట్టారని అన్నారు. తీన్మార్ మల్లన్న గెలుపు చరితాత్మక విజయం అని ,పట్టభద్రుల తరపున పోరాడే ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి , జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి పిలుపుమేరకు రాత్రింబవలు పట్టభద్రుల ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించి, ఉత్తేజ పరిచిన ప్రతి కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు, తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి గెలిపించిన పట్టభద్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ కంటికి రెప్పల కాపాడుకుంటుందని అన్నారు.

# దేశానికి సేవ చేయగలిగేది రాజ్యాంగం వల్లనే

**భారత ప్రధాని నరేంద్ర మోడి**

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్/న్యూ ఢిల్లీ:



దేశానికి సేవ చేయగలిగేది రాజ్యాంగం వల్లనే,మన రాజ్యాంగం కోట్లాది మందికి ఆశ,బలాన్ని, గౌరవాన్ని ఇచ్చిందని భారత ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.మన రాజ్యాంగం కోట్లాది మందికి ఆశ,బలాన్ని, గౌరవాన్ని ఇచ్చింది నా జీవితంలోని ప్రతి క్షణం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మనకు అందించిన భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఉదాత్తమైన విలువలను నిలబెట్టడానికి అంకితం చేస్తున్నాను.పేదరికంలో,వెనుకబడిన కుటుంబంలో పుట్టిన నాలాంటి వ్యక్తి దేశానికి సేవ చేయగలిగేది రాజ్యాంగం వల్లనే అని ట్విట్టర్ (%శ%) లో పోస్ట్ చేశారు.